06ATP27_06ATP27.qxd 04-09-2025 PM 11:06 Page 1



# చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7వ శ్రీవారి ఆలయం మూసివేత

### -లక్ష్మినరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



లక్ష్మినరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం భాద్రపద పూర్ణిమ ఈనెల 7వ తేదీన ఆదివారం రాహుగ్రహస్త సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మూసివేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రహణం 7వ తేదీన రాత్రి 9.50 నిమిషాలకు పట్టి 8వ తేదీన సోమవారం తెల్లవారుజామున 3.41 నిమిషాలకు విడుస్తుందన్నారు. దీని కారణంగా 7వ తేదీన మధ్యాన్నం 12.30 గంటలకు లక్ష్మినరసింహ స్వామివారికి మహా నైవేద్యం అనంతరం ఆలయాన్ని మూసివేసి మరుసటి రోజున 8వ తేదీ సోమవారం స్వామివారికి సుప్రభాత సేవ, పుణ్యాహవాదనము, సం ప్రోక్షణ అనంతరం ఉదయం 6 గంటల నుండి స్వామివారి దర్శన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

**6న శ్రీవారి హుండీల ఆదాయం లెక్కింపు:**

ఈనెల 6వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు లక్ష్మినరసింహస్వామి ఆలయంలోని హుండీలను తెరిచి హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపులను లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీల లెక్కింపులో పాల్గొనే స్వామివారి భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్లపంచ, కండువా మాత్రమే ధరించి హాజరు కావాలని కోరారు.

# విద్య వినాయకుడి లడ్డూ ప్రసాదం రూ.1.01 లక్షలు..!

### -వేలంలో దక్కించుకున్న ఆదోనికి చెందిన కురుబ రాజేష్

### -కోలాహలంగా కొనసాగిన వినాయకుడి నిమజ్జనోత్సవం

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



విద్య వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న కురుబ రాజేష్ తదితరులు

పట్టణంలోని మాస్టర్ సీవీవీ నగర్‌లోని వీరశైవ కళ్యాణ మండపంలో కొలువుదీర్చిన విద్య వినాయకుడి (30వ వార్షికోత్సవం) లడ్డూ ప్రసాదాన్ని ఆదోని పట్టణానికి చెందిన కురుబ రాజేష్ 1,01,116 రూపాయలకు దక్కించుకున్నారు. వినాయకుడి లడ్డూ ప్రసాదంతోపాటు ఇతరత్రా పూజా సామాగ్రిను విద్య వినాయక ఉత్సవ వేలం నిర్వహించగా విశేష స్పందన కనిపిచింది. వెండి గొలుసును కురుబ రంజిత్ 26,100 రూపాయలకు, వెండి విగ్రహాన్ని గుండ్లపల్లి తిమ్మారెడ్డి 22,000 రూపాయలకు, కలశంను కురుబ సాయినాధ్ 20,116 రూపాయలకు, వెండి కడియంను శ్రావణ్ (స్పైస్ ఇన్ రైస్ రెస్టారెంట్) 16,500 రూపాయలకు, వెండి ఉంగరంను కిరణ్‌స్వామి 5,600 రూపాయలకు, శాలువాను రాజేష్ 4,100 రూపాయలకు దక్కించుకున్నారు. కాగా గురువారం రాత్రి విద్య వినాయకుడి విగ్రహం నిమజ్జనోత్సవం ఊరేగింపు వైభవంగా జరిగింది. మేళతాళాలు, డప్పు, ఇతరత్రా సంగీత వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ బాణాసంచా పేల్చుతూ దాడిపొడవునా నృత్యాలు చేస్తూ వినాయకుడి విగ్రహాన్ని తరలించి ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనం గావించారు.



విద్య వినాయకుడి నిమజ్జనోత్సవ ఊరేగింపులో కళశాలతో యువతులు

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్‌కు ఘన సన్మానం



మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తులకు సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, టిడిపి నాయకులు.

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త.**

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మడకశిర పట్టణానికి చెందిన భక్తర్ ను కూటమి ప్రభుత్వం నియమించడంతో పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, బద్రీనాథ్,టిడిపి నాయకులు కాపు రామాంజనేయులు, శ్రీనివాసులు, బోయ రామాంజనేయులు, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, నారాయణ,మైనార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా భక్తర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ భక్తర్ మాట్లాడుతూ: కూటమి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ పెద్దలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు మాట్లాడుతూ : మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ టిడిపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలపోతం చేసి గత సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపునకు కృషి చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎన్నో ఒడిదుడుకులకు ఎదురొడ్డి టిడిపి పార్టీని బలోపేతం చేశారన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం భక్తర్ పై ఎన్నో అక్రమ కేసులు నమోదు చేశారని అక్రమ కేసులు భయపడకుండా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడానికి కృషి చేశారన్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి శాలువాలతో భక్తర్ ను ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డిఓ

**సోమందేపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఒ

మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ బాబు పరిశీలించారు, గురువారం రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆర్డిఓ దగ్గరుండి పర్యవేక్షించారు, రైతులతో ఆర్డీవో ఏ పంటలు వేశారు, మీది ఏ గ్రామం అంటూ పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశులతో స్టాక్ ఎంత వచ్చింది, రైతులకు ఏ విధంగా యూరియా అందిస్తున్నారు, ఏమన్నా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు, ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడికృష్ణ మీనన్, ఉపతహసిల్దార్ రెడ్డి శేఖర్, వ్యవసాయ అధికారిని విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

# గీతా నగర్ రోడ్డు ను బాగు చేసుకుందాం- నీరగంటి చంద్ర

**సోమందేపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



పేరుకుపోయిన డ్రైనేజ్ నీ క్లీన్ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గీతా నగర్ రోడ్డు , స్థానిక కసిరి శెట్టి హోటల్ సమీపంలో డ్రైనేజు వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యి, సీసీ రోడ్డు దెబ్బ తినడంతో ఆ మార్గం అస్తవ్యస్తంగా మారింది, ఈ విషయాన్ని తెలుసుకున్న హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర గురువారం ఆ స్థలాన్ని పరిశీలించి , వెంటనే జెసిబి తెప్పించి డ్రైనేజీను శుభ్రపరిచి, నూతన డ్రైనేజీ , సిసి రోడ్డు మర మత్తు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు, అకాల వర్షాలు రావడంతో అనునిత్యం డ్రైనేజీ నిండుగా చెత్త పేరుకుపోవడంతో ఆ వర్షపు నీరు రోడ్డు మీద ప్రవహిస్తోంది, ఈ నేపథ్యంలో వర్షం దెబ్బకు సిసి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు మరియు డ్రైనేజీని పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరితో కలిసి , వెంటనే డ్రైనేజీ నూతనంగా నిర్మించి సిసి రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని మేజర్ పంచాయతీ మేస్త్రి శ్యామన్నను ఆదేశించారు, ప్రజలకు వాహనదారులకు ఇటువంటి ఆటంకం కలగకుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ లక్ష్యమని, రాష్ట్ర మంత్రి సవిత ఆదేశాలతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నాము అన్నారు , ఈ కార్యక్రమంలో గట్టు మహేంద్ర, గీత నగర్ వాసులు, మారుతి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు....

# ఘనంగా ఆర్ జె రత్నాకర్ జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్4, ప్రభాతవార్త**



గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ 55వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గురువారం రత్నాకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన నివాసం వద్ద పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున గజ మాలలు, భారీ కేకులు తీసుకువెళ్లి కట్ చేసి శుభాకాంక్షలు పలికారు. అనంతరం అక్కడి నుంచి రత్నాకర్ దంపుతులను హనుమాన్ కూడలి వరకు పూలవర్షంతో అపూర్వ స్వాగతం పలుకుతూ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కీలు గుర్రాలు, డప్పు సప్పులు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులందరికీ తనపై ఇంత ప్రేమ అనురాగం చూపుతున్న మీ అందరినీ అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, యువ పారిశ్రామికవేత్త రమేష్ నాయక్,ఊరు వాకిలి సురేష్ నాయుడు, పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాదస్పద భూముల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్

**వజ్రకరూరు సెప్టెంబర్4 ప్రభాతవార్త**

మండలంలోని పొట్టిపాడు గ్రామం లో గురువారం డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ పర్యటించి వివాదా స్పద స్థలాన్ని పరిశీలించారు. గత కొద్దిరోజుల క్రితం గ్రామానికి చెందిన అశోక్ కుమార్, చిన్న గోవిందు, రాజశేఖర్, సునీల్, లింగరాజు, సుబ్బరాయుడు, కేశన్న గారి పెన్న ఓబులేసు చిన్న ఎర్రి స్వామిలు వారి భూములను గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి చదును చేయించాడని ఆర్థికశాఖమంత్రి జిల్లాకలెక్టర్ తహసిల్దారులకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ గ్రామంలో పర్యటించారు. బాధితులతో మాట్లాడుతూ వారి వద్ద ఉన్న ఆధారాలను చూపించాలన్నారు. తమ పెద్దల కాలంలో భూములు కొన్నారని, తమ వద్ద ఎటువంటి ఆధారాలు లేవని వారు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గతంలో అక్కడ ఏమి ఉండేదో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. వాటితో పాటుగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక ను అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఆర్.ఐ సతీష్, వీఆర్వో ఈశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మరడకశిరకు కూటమి నాయకులు తరలిరండి

**అమరాపురం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ దృశ్యం

మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు నేడు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు తిరిగి సమావేశానికి అమరాపురం మండలం నుండి అత్యధిక సంఖ్యలో మడకశిరకు తరలి వెళ్లాలని అమరాపురం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న అనంతపురంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేయుచున్న సందర్భంగా విజయవంతం కోసం కూటమి నాయకు లు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పరిశీలకులుగా జయనాగేశ్వర్ రెడ్డి, జయప్రకాష్ లు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టించుకోరా

### కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ నీరు నిలవడం వల్ల పలు ప్రాంతాలలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, తద్వారా పట్టణంలో దుర్వాసనలు వెదజల్లుతోందని మున్సిపల్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో స్టేట్ బ్యాంక్ వీధిలో రహదారులపై వర్షం నీరుతో పాటు డ్రైనేజీ నీరు నిలవడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. దీంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. పరిశుభ్రత పాటించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కౌన్సిలర్లు ప్రశ్నించారు. దోమల నివారణకు మున్సిపాలిటీ వ్యాప్తంగా ఫాగింగ్ చేయించాలని డిమాండ్ చేశారు.14 వ వార్డ్ కౌన్సిలర్ వెంకటరమణ మాట్లాడుతూ కౌన్సిలర్లను అధికారులు గుర్తించడం లేదన్నారు. మేము కేవలం సమావేశాలకు వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నామే తప్ప తాము ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తాము ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని నిలదీశారు. పెన్షన్ల పంపిణీలతో పాటు ఇతర కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్లను అధికారులు పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు సమీపిస్తున్నాయని తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చేపట్టాలని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ తిప్పన్న మాట్లాడుతూ, చిత్రావతి వంతెన సమీపంలో పార్కు నిర్మాణం జరుగుతోందని నదికి వరద ప్రవాహం అధికంగా వచ్చినప్పుడు సాయి నగర్ ప్రాంతానికి ముప్పు తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నదీ పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న పార్కు నిర్మాణం వల్ల భవిష్యత్తులో ముప్పు తప్పదని, అసలు ఇరిగేషన్ అధికారులు నదిలో పార్కు ఎందుకు నిర్మాణం చేపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కమిషనర్ క్రాంతి కుమార్ స్పందిస్తూ వీధిలైట్ల ఏర్పాట్లకు టెండర్లు పిలిచినప్పటికీ ఎవరు ముందుకు రావడం లేదని వచ్చే కౌన్సిల్ సమావేశం లోపు అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యులు కౌన్సిల్ సమావేశం దృష్టికి తెచ్చిన సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వాతి, ఆర్ఐ నరసింహులు, సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల నిర్మాణ రంగానికి చేయూత

### రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్

**పుట్టపర్తి (కల్చరల్) , సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా నిర్మాణరంగం పుంజుకోవడానికి చేయూత ఇచ్చినట్లు అవుతుందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరుల తో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ విధానంతో గతంలో వినియోగదారులు ఎంతో నష్టపోయే వారిని ఈనాడు జీఎస్టీని తగ్గించడం వల్ల వివిధ రకాల వస్తు సేవలలో వినియోగదారులకు మేలు చేకూరిందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య బీమా జీవిత బీమా పాలసీ వంటి వాటిపై జీఎస్టీ పూర్తిగా తీసివేయడం అనేది శుభ పరిణామం అని తెలిపారు. విద్య వైద్యానికి సంబంధించి ఎన్నో రకాల వస్తు సేవలు తగ్గినందుకు వినియోగదారులకు మేలు చేకూరుందన్నారు. సిమెంట్ పై జీఎస్టీ తగ్గడం వల్ల నిర్మాణరంగం మరింత వేగంగా సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుంచి మినహాయించాలి ఎస్టీయు డిమాండ్.

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు . పుట్టపర్తి మండలం పుట్టపర్తి ప్రాథమిక ,ఉన్నత పాఠశాల, జగరాజుపల్లి ఉన్నత పాఠశాల పెడపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల నిడిమామిడి ,బత్తలపల్లి పాఠశాలలను సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులనుండి మినహాయిస్తాం అంటూనే మరిన్ని బోధ నేతల పనులను ప్రభుత్వం ఉపాధ్యాయులకు కేటాయిస్తున్నదని, ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ నమోదు కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి సిఆర్ఎంటి లేదా కంప్యూటర్ ఆపరేటర్ని ప్రతి క్లస్టర్ కు కేటాయించి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఎస్ టి యు ఆర్థిక కమిటీ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్ కుమార్ జిల్లా కార్యదర్శి వెంగమ నాయుడు జిల్లా కౌన్సిలర్స్ శ్రీనివాసులు ,వెంకటేష్, నాగేంద్ర, భక్తవత్సల నాయుడు , ఉపాధ్యాయులు శంకర్ నారాయణ, శంకర్ రెడ్డి ,మురళి, హరిప్రసాద్, విక్రమ్ కుమార్ ,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

మహిళా చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ జయంతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పుట్టపర్తి మండలం పరిధిలోని జగరాజుపల్లి కస్తూరి బ పాఠశాలలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో " బేటీ బచావో బేటీ పడావో " కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పుట్టపర్తి సీడీపీఓ జయంతి హాజరై బాలిక, మహిళా చట్టాలపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆడపిల్లను బ్రతకనిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం మని, బాల్యవివాహాలు, ఆడపిల్ల చదువు, మంచి స్పర్శ చెడు స్పర్శ, పిల్లలపై అఘాత్యాలు మొదలైన అంశాల గురించి బాలికల కు తెలియజేశారు. టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 104, 181, 112 గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుప్రజ, అంగన్వాడీ కార్యకర్తలు అరుణ, విజయ, చంద్రుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంగళకర స్కూల్‌నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం

**కొత్తచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి నీ పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పుట్టపర్తి రూరల్ పరిధిలో జగరాజు పల్లి మంగళకర స్కూల్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలో తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ప్రధానోత్సవం నిర్వహించబడును. సత్య సాయి జిల్లా లో మొత్తం 71 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు కి ఎంపికయ్యారు ప్రధానోపాధ్యాయులు మరియు స్పెషల్ ఆఫీసర్స్ (ఎస్ ఒ) లు 10, పీజీటీ లు 03, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 03, ఎస్. ఎ ఇంగ్లీష్ 05, ఎస్. ఎ గణితం 06, ఎస్. ఎ ఫిజికల్ సైన్స్ 03, ఎస్. ఎ సోషల్ స్టడీస్ 01, ఎస్ ఎ ఫిజికల్ ఎడ్యుకేషన్ 04, పి పి ఎస్ హెచ్ ఎం 07, ఎస్ జి టి 29 మంది టీచర్ బెస్ట్ టీచర్స్ గా ఎంపికయ్యారు ఈ సందర్భంగా జిల్లాలో తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ప్రధాన ఉత్సవం నిర్వహించబడును ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు ప్రత్యేక ఆహ్వానితులు గా విచ్చేయనున్నారు.

# బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం.

### మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన పుట్టపర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ జయంతి

**కొత్తచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.**



కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ జయంతి దృశ్యం

బాల్య వివాహాలు లేని సమాజాన్ని ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుట్టపర్తి ప్రాజెక్టు సిడిపిఒ జయంతి పేర్కొన్నారు. మహిళా చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ జయంతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పుట్టపర్తిమండలం పరిధిలోని జగరాజుపల్లి కేజీబీవీ పాఠశాలలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో " బేటీ బచావో బేటీ పడావో " కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పుట్టపర్తి సీడీపీఓ జయంతి హాజరై బాలిక, మహిళా చట్టాలపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆడపిల్లను బ్రతకనిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం మని, బాల్యవివాహాలు, ఆడపిల్ల చదువు, మంచి స్పర్శ చెడు స్పర్శ, పిల్లలపై అఘాత్యాలు మొదలైన అంశాల గురించి బాలికల కు తెలియజేశారు. టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 104, 181, 112 గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుప్రజ, అంగన్వాడీ కార్యకర్తలు అరుణ, విజయ, చంద్రుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే సమస్యలకు పరిష్కారం

### ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు ఆనందదాయకం ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య

**తాడిమర్రి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త**

పాత్రికేయులంతా ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించు కుందామని శ్రీ సత్యసాయి జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన తాడిమర్రిలో ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయ భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనాన్ని మండల తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగరావు ప్రారంభించగా, యూనియన్ అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, ఐజేయూ సభ్యులు అయ్యన్న గారి శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తాడిమర్రి మండలం ఏపియుడబ్ల్యూజే అధ్యక్షులు ఓబులపతి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో హిందూపురం తర్వాత అతి చిన్న మండలమైన తాడిమర్రిలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం ఆనందకరమన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు అంత తేలికైన విషయం కాదని, మండలంలోని విలేకరులందరూ ఐక్యమత్యంగా ఉంటూ దాతల సహకారంతో ఈ మహత్కార్యాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాడిమర్రి మండలాన్ని జిల్లాలోని మిగతా మండలాల పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంపీడీవో రంగారావు మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభం మీడియానే నని ఆ మీడియా కూడా గౌరవభావంతో నడుచుకుంటూ ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాన కార్యదర్శి బాబు, ఐజేయు సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ తాడిమరి పాత్రికేయులందరూ ఐక్యమత్యంతో ఒక తాటిపైకి రావడం వలన తాము అనుకున్నది సాధించి మిగతా మండలాల పాత్రికేయులకు ఆదర్శప్రాయులుగా నిలవడం తమకెంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్ నాయుడు, ఏపీడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యులు జీవీ నారాయణ, డివిజన్ గౌరవాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పూల మూర్తి ప్రసాద్, గోల్డ్ ప్రసాద్, తాడిమర్రి మండల శాఖ ప్రధాన కార్యదర్శి దాసరి రామకృష్ణ, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, సుప్రమా ఫౌండేషన్ వెంకటేష్ ,ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు ఆదినారాయణ, రామానాయుడు, కునుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశ్వర్థ, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, సీనియర్ పాత్రికేయులు భుజంగరావు స్థానిక ఏపీయుడబ్ల్యూజే నాయకులు ముజ్బార్ రెహమాన్, నాగరాజయ్య, వీరనారప్ప, బద్రి, అశ్వర్థ, అనంతరెడ్డి, వెంకటేష్, సాయినాథ్ రెడ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డుకు ఎంపికైన విశ్వనాథ్‌స్వామి

**మడకశిర సెప్టెంబర్ 04 ప్రభాతవార్త;**




ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్‌స్వామి

మండల పరిధిలోని బుళ్లసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న కె.విశ్వనాథ్ స్వామి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా గురువారం మండల విద్యాధికారి కార్యాలయం నుండి అధికారులు చరవాణి ద్వారా ఈ సమాచారాన్ని తెలియజేశారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా ప్రభుత్వం ఈ అవార్డులను అందజేయనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాని న్ని పురస్కరించుకొని ఈఅవార్డును విశ్వనాథ్‌స్వామి శుక్రవారం పుట్టపర్తిలో అందుకోనున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు విశ్వనాథ్‌స్వామిని అభినందిస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# రైతులు పంట నమోదు చేసుకోవాలి

### -మండల వ్యవసాయాధికారి కాత్యాయని

**పుట్లూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



పంట నమోదును పరిశీలిస్తున్న ఏఒ కాత్యాయని

ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వివిధ పంటలను ఈ క్రాప్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయని పేర్కొన్నారు. గురువారం మండలంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఏఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని ఆమె తెలియచేశారు.

09ATP27_09ATP27.qxd 04-09-2025 PM 11:07 Page 1



# గంగమ్మ ఒడి చేరిన విఘ్ననాయకుడు..!

-కోలాహలంగా విగ్రహాల నిమజ్జనోత్సవ ఊరేగింపులు

-దారి పొడవునా చిన్న పెద్ద కేరింతలు, నృత్యాలు



చిన్న ఆంజినేయస్వామి గుడిలో కొలువుదీర్చిన వినాయకుడి నిమజ్జనోత్సవ ఊరేగింపు దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

విఘ్ననాయకుడు గంగమ్మ ఒడి చేరాడు. గతనెల 27వ తేదీన వినాయక చవితి పండుగ రోజు వివిధ ప్రాంతాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాలను 9వ రోజు గురువారం నిమజ్జనం గావించారు. ఉరవకొండ పట్టణంలోని 14వ వార్డు చిన్న ఆంజినేయస్వామి గుడిలో కొలువుదీర్చిన వినాయకుడితోపాటు మాస్టర్ సీవీవీ నగర్‌లోని వీరశైవ కళ్యాణ మండపంలో కొలువుదీర్చి విద్య వినాయకుడు, 10వ వార్డు రంగా వీధిలో కొలువుదీర్చిన వినాయకుడి విగ్రహాలను ట్రాక్టర్లలో కొలువుదీర్చి మేళతాళాలు, డప్పు, సంగీత వాయిద్యాల నడుమ దారి పొడవునా బాణాసంచా పేల్చుతూ జై బోలో గణేష్ మహారాజ్‌కి అంటూ నినదిస్తూ రంగులు చల్లుకుంటూ పిల్లలు, పెద్దలు నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపులుగా నిమజ్జనానికి తరలించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ వివిధ చోట్ల కొలువుదీర్చిన విగ్రహాలను కూడా నిమజ్జనం గావించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో నిమజ్జన ఊరేగింపులతోపాటు నిమజ్జన ప్రాంతాలైన చిన్నముష్టూరు హంద్రీనీవా కాలువ, మోపిడి, నింబగల్లు హెచ్ఎల్‌సీ కాలువలు తదితర ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహించారు.



ప్రత్యేక పూజలందుకున్న వినాయకుడి విగ్రహం

# ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికు నూతన పీడియాట్రీషన్, డెంటల్ సర్జన్

-బాధ్యతలు చేపట్టిన పీడియాట్రీషన్ డాక్టర్ డి.తేజప్రతిమ, డాక్టర్ రాధారాణి

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

ఉరవకొండలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికు డిప్యూటీ సివిల్ సర్జన్ (పీడియాట్రీషన్)గా డాక్టర్ డి.తేజప్రతిమ, డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా డాక్టర్ రాధారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలోగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా (స్పెషలిస్టు) బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ డి.తేజప్రతిమకు పదోన్నతి కల్పిస్తూ ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికు బదిలీ చేశారు. కళ్యాణదుర్గం ఆసుపత్రిలో డెంటల్ అసిస్టెంట్ సర్జన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ రాధారాణికు డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా పదోన్నతిపై ఉరవకొండకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.తేజప్రతిమ డాక్టర్ రాధారాణి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరిను కలిసి విధుల్లో చేరారు.



డిప్యూటీ సివిల్ సర్జన్ (పీడియాట్రీషన్) డాక్టర్ డి.తేజప్రతిమ

# విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది

-గురుపూజోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ




గురుపూజోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఈ లోకంలో గురువుస్థానం ఎంతో ఉన్నతమైనదని సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయస్థాయి నుండి రాష్ట్రపతి పదవిని అదిరోహించారన్నారు. గురువు అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగిస్తాడన్నారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ మన అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి తొలుత ఉప రాష్ట్రపతిగా ఆతరువాత రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించడం మనకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణను షాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్లు ఎం.పరమేష్, డా॥బి.వెంకటరాముడు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణను సన్మానిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

# చిన్నముష్టూరులో భర్తపై దాడిచేసిన భార్య

-తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన భర్త

**ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



భార్య చేతిలో దాడికి గురై తీవ్రంగా గాయపడిన ఓబులేసు



దాడికి పాల్పడిన భార్య ఉలిగమ్మ

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో గురువారం భర్త ఓబులేసుపై అతని భార్య ఉలిగమ్మ దాడిచేసి కొట్టగా అతను తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఓబులేసు మూగవాడని అతను గ్రామంలోనే ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడన్నారు. గత కొంత కాలంగా కుటుంబంలో గొడవలు కొనసాగుతున్నాయని ఈక్రమంలోనే గురువారం భార్యాభర్తలు మరొకమారు గొడవ పడగా భార్య క్షణికావేషంలో అతనిపై దాడిచేసి కట్టెతో కొట్టడంతో తల, ముఖంపై గాయాలయ్యాని వివరించారు. గాయపడిన వ్యక్తిని బంధువులు ఆటోలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ చికిత్స పొందుతున్నాడు. సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వ్యక్తిని పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన భార్య ఉలిగమ్మ, బంధువుల ద్వారా దాడి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

# వైకాపా పంచాయతీ కన్వీనర్‌ను పరామర్శించిన నాయకులు



పరామర్శిస్తున్న దళిత నాయకులు

**అమరాపురం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

అమరాపురం మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ తనయుడు, వైకాపా అమరాపురం పంచాయతీ కన్వీనర్ జోగేంద్రకు రోడ్డు ప్రమాదం జరిగి చిన్నపాటి గాయాలు కావడంతో గురువారం అమరాపురం మండల దళిత నాయకులు పరామర్శించారు. ప్రమాదపు సమాచారం తెలిసిన వెంటనే అమరాపురం అంబేద్కర్ కుటుంబ సభ్యులైన జెకె నరసింహామూర్తి, పేలుబండ ప్రసాద్, అమరాపురం ఏ. నారాయణ మాదిగ, వీరాపురం సురేష్ , ఆటో తిప్పయ్య, రామచంద్రప్ప నాగరాజ్, అగ్రికల్చర్ తిప్పే స్వామి తదితరులు పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# జక్కలవడికిలో సంచార చికిత్స




సంచార సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

**కనేకల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

కనేకల్ మండల పరిధిలోని జక్కల వడికి గ్రామం నందు గురువారం సంచార చికిత్స నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా సంచార చికిత్స కార్యక్రమం చేపట్టిందని, ప్రతి నెల మొదటి గురువారం, మూడవ శుక్రవారం రోజుల్లో ఎస్.సీ.పి.లు నిర్వహిస్తున్నామని వైద్యాదిరిణి డాక్టర్ మల్లేశ్వరి తెలిపారు. అలాగే మారుతున్న వాతావరణ దృష్ట్యా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మలేరియా,డెంగ్యూ జ్వరాల వల్ల జాగ్రత్తగా ఉండాలని,వ్యక్తగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు సూచించారు. ఈకార్యక్రమానికి హాజరైన గర్భవతులకు, మధుమేహం,బీపి రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.పీ.హెచ్.ఏ(ఎం), ఎం.ఎల్.హెచ్.పీ. రాజేశ్వరి, ఏఎన్ఎం ఇందిరా, ఆశా వర్కర్స్ మాదేవి,లక్ష్మి పాల్గొన్నారు.గర్భిణీ స్త్రీలకు, గ్రామీణ రోగులకు ఉచితంగా చికిత్సను అందించారు.గర్భిణీల ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ,అవసరమైన మందులు, పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. గ్రామీణులకు ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని స్థానికులు తెలిపారు

# విద్యార్థులను కొట్టిన టీచర్ వాగ్వాదానికి దిగిన తల్లిదండ్రులు

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



ఉపాధ్యాయులుతో వాగ్వాదానికి దిగిన తల్లిదండ్రులు

కూటమి ప్రభుత్వం విద్య పై ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరూ చదుకోవాలి కార్పోరేట్ తరహా సర్కార్ బడులు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా అన్ని సదూపాయాలుతో సర్కార్ బడులు నిర్వహించాలని ప్రభుత్వం ముందుకు సాగుతోంది అయితే ఆ సర్కార్ బడిలోనే వాగ్వాదాలు,వివాదాలు వివరాలు ఇలా మండల పరిధిలోని పూలకుంట గ్రామంలో అయ్యప్ప నగర్ లో ఉన్నటువంటి మండల ప్రాథమిక పాఠశాల లో రెండవ తరగతి విద్యార్థులు రోహిత్ లక్ష్మమ్మ విద్యార్థులు ను శిరివిద్య టీచర్ కొట్టడం తో తల్లిదండ్రులు టీచర్లు ప్రధానోపాధ్యాయులు తో వాగ్వాదానికి దిగారు తమ పిల్లలు బాగా చదువుకోవాలని మేము బడికి పంపిస్తే టీచర్లు పిల్లలను కొడతారా నమ్మకం తో పిల్లలు చదివిస్తారంటే ఇష్టమొచ్చినట్లు కొడతారా అంటూ పాఠశాల వద్ద వాగ్వాదం చేసారు తమ పిల్లలు అనారోగ్యం పాలయితే మేము ఎంత బాధపడతాము అంటూ ఆవేదన వ్యక్తంచేశారు ఈ విషయం పై హెడ్ మాస్టర్ టీచర్ల మధ్య కూడా వివాదం ఏర్పడింది ఒకరికొకరు గట్టిగా అరుచుకుంటూ తల్లిదండ్రులు సమాదానపరిచి పంపించాలని హెడ్ మాస్టర్ మాట్లాడుతున్న సందర్భంలో ఒక హెడ్మాస్టర్ గా టీచర్ల పక్షాన నిలబడి మాట్లాడాలి అంతే కాని తల్లిదండ్రులు పక్షాన మాట్లాడతారా అంటూ టీచర్లు హెడ్మాస్టర్ పై వివాదం చేసారు పాఠశాల అనేది చదువుకోసం ఉండేది వాగ్వాదాలు వివదాలు కోసం కాదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ బడుల్లో ఇటువంటి వి పునారావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మిలాద్ ఉన్ నబీ సంతోషంగా నిర్వహించుకోవాలి

పంచాయతీ కార్యదర్శులు యు. హిదయాతుల్లా, సర్దార్ వలి,బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



పంచాయతీ కార్యదర్శులు

మిలాద్ ఉన్ నబీ పండుగ అనంత రూరల్ మండలం లోని ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు సంతోషంగా నిర్వహించుకోవాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు యు.హిదయతుల్లా, సర్దార్ వలి, బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ మీలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ముస్లిం, మైనార్టీసోదరీసోదరులకు మహమ్మద్ ప్రవక్త వారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్ధనచేయించారు. మండలం గ్రామంలోని మా తోటి ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు మిలాద్ ఉన్ నబీ పండుగను సంతోషంగా నిర్వహించుకుని ఆ అల్లా కృపను పొందాలని కోరుచున్నామన్నారు.

# దొంగలు పడ్డారు దోచుకెళ్లారు



దొంగతనం జరిగిన దుకాణంలో విచారణ చేస్తున్న పోలీసులు

**డి.హిరెహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త**

మద్యం దుకాణం, బంగారు నగలు విక్రయం దుకాణాల్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంకు పాల్పడ్డారు. ఈ దొంగతనం ఘటన డి. హిరెహాళ్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దుకాణాల యజమానులు గురువారం ఉదయం యథాతతంగా దుకాణాలు తెరవగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రాయదుర్గం సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో బొమ్మనహాల్ ఎస్సై నబిరసూల్ తదితరులు దొంగతనం జరిగిన దుకాణాల వద్దకు చేరుకుని పరిశీలించి యజమానులను విచారించి ఎంత సొమ్ము దోచుకెళ్ళారని విచారణ చేశారు. ఈ సందర్భంగా బంగారు నగల విక్రయం దుకాణం వ్యాపారి తమ దుకాణంలో 7 కేజీల వెండి, రెండు తులాలు బంగారం నగలు దోచుకెళ్ళినట్లు పోలీసులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మద్యం దుకాణం యజమానులు తమ దుకాణంలో రూ. 2 లక్షల నగుదు దోచుకెళ్ళారని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ అనుమానిత అపరిచిత వ్యక్తులను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. దుకాణాల యజమానులు ఇచ్చే ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి దొంగలను గుర్తించేందుకు తగిన చర్యలు చేపడతామని సీఐ చెప్పారు. దుకాణాల గదులకు వెనక వైపున ఏర్పాటుచేసిన వెంటిలేషన్ ఊసులను తీసి నిచ్చెన వేసుకుని దుకాణాల్లో ప్రవేశించి దొంగతనముకు పాల్పడ్డారని ఆయన తెలిపారు.

# హేమావతిలో ఘనంగా గణేష్ శోభాయాత్ర వేడుకలు

**అమరాపురం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



అమరావురంలో మండల పరిధిలోని హేమావతి పాత ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ మరియు వాల్మీకి యువకు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యల శోభా యాత్ర వేడుకలు వైభవంగా నిర్వహించారు. గణేశ గణేష్ శోభాయాత్ర వేడుకలు మహిళలు భక్తాదులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. శోభాయాత్ర వేడుకల సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శోభయాత్ర ఊరేగింపునిర్వహించినారు. వాల్మీకి ఒక సంఘం మరియు అంబేద్కర్ యూత్ యువకులు వినాయకుని ఉత్సవాల సందర్భంగా నృత్య ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# టీచర్లను బోధనేతర పనుల నుంచి మినహాయించాలి

**కొత్తచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.**

ఉపాధ్యాయుల ను బోధ నేతర పనుల నుంచి మినహాయింపు కలిగించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పుట్టపర్తి మండలం లో జగరాజుపల్లి పెడబల్లి తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆన్లైన్ నమోదు కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి సి ఆర్ ఎం టి లేదా కంప్యూటర్ ఆపరేటర్ నీ ప్రతి క్లస్టర్ కి నియమించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్ కుమార్ జిల్లా కార్యదర్శి వెంగమా నాయుడు జిల్లా కౌన్సిలర్ శ్రీనివాసులు వెంకటేష్ నాగేంద్ర భక్తవత్సల నాయుడు టీచర్స శంకర్ నారాయణ మురళి హరి ప్రసాద్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



బోధనకు మాత్రమే పరిమితం చేయాలనీ ఎస్టియు సంఘం డిమాండ్.

# పంచాయతీలో పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలి

డి యల్ పీ ఓ విజయ్ కుమార్

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



పన్ను వసూలు వివరాలు అడిగి తెలుసుకుంటున్న డియల్‌పీఓ

అనంత రూరల్ మండలంలో ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలని డి యల్‌పీఓ విజయ్ కుమార్ తెలియజేశారు. గురువారం అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం పంచాయితీని ఆయన గ్రేడ్1 పంచాయతీ కార్య దర్శి ప్రవీణ్ బాబుతో కలసి తనిఖీ చేశారు. అనంతరం ఆయన పంచాయతీ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కి సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్ కు సంబందించిన అన్ని వివరాల నమోదుపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ లో ఇంటీ పన్నులు, పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులు మిలాద్ ఉన్ నబీ సంతోషంగా నిర్వహించుకోవాలి

- ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి




రహమత్ మసీదు సభ్యులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ చంద్రబాబు నగర్లోని మజీద్ ఏ రహమత్ కమిటీ సభ్యులకు రూ. 12 వేలు చెక్కును ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ కమిటీ వారు వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతులమీదుగా మజీద్ రహమత్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగాఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ ముందుగా వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికిఆంధ్రప్రదేశ్రాష్ట్రముస్లింసోదరీసోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త వారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్ధనచేయించారు. ప్రతి సంవత్సరం మిలాద్ ఉన్ నబి పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ చంద్రబాబు నగరలోని రహమత్ మసీద్ సభ్యులకు కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మసీద్ సభ్యులకు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ. 12 వేలు చెక్కును అందజేయడం జరిగిందన్నారు. మండలం గ్రామంలోని మా తోటి ముస్లిం సోదరులు సోదరీమణులు మిలాద్ ఉన్ నబీ పండుగను సంతోషంగా నిర్వహించుకుని ఆ అల్లా కృపను పొందాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి,మరియు రహమత్ మజీద్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

# నిస్సహాయ చిన్నారులకు అండగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్

- ట్రస్ట్ చైర్మన్ నిర్మల మురళి.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



నిస్సహాయ చిన్నారులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్న దృశ్యం.

నిత్యసురభి చాటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా నిస్సహాయ కుటుంబానికి చెందిన చిన్నారులకు పది వేల విలువచేసే నిత్యవసర సరుకులతో పాటు రూ. 5000 నగదును అందించారు. అనంతపురం రాజీవ్ కాలనీ పంచాయతీ గణేనాయక్ కాలనీకి చెందిన లక్ష్మమ్మ ముగ్గురు చిన్నారులతో జీవనం సాగిస్తోంది. ఈ చిన్నారుల తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.చిన్నారులను తల్లి వదిలేసి వెళ్లిపోయింది. అనాథ చిన్నారులు ముగ్గురు మిగలడంతో తమ నానమ్మ ఆయిన లక్ష్మమ్మతో కలిసి ఉంటున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన నిర్మలమురళి బాధ్యతగా గురువారం పదివేల విలువచేసే నిత్యవసర సరుకులతో పాటు రూ. 5000 నగదును పుట్టినిల్లుఆశ్రమంలో అందించారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాసభారతీయులు మా అన్నయ్య కల్లమడి రవీంద్రనాథ్ , సతీమణి రమాదేవి, వారి కుమార్తె శ్రీమతి సుచరిత పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ తల్లి ఎంత కఠినాత్మరాలు అయినా పిల్లలను వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు.పిల్లలులేకుండాతల్లిఉండవచ్చునేమోకానీ తల్లి లేకుండా ఈ సమాజంలో పిల్లలు ఉండలేరన్న విషయాన్ని ప్రతి తల్లి గ్రహించాలని కోరారు. వీలున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇలాంటి నిస్సహాయ చిన్నారులకు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు, సర్పంచ్

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త**



వాటర్ ట్యాంక్ పనులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్ మండలంలోని చిన్నంపల్లి పంచాయతీలో జలజీవన్ మిషన్ క్రింద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను పీ ఏ బీ ఆర్ నుంచి ఇంటింటికి త్రాగునీరు అందించే ట్యాంకులను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, శ్రీధర్, జె ఈ శివకుమార్,గ్రామ సర్పంచ్ శివ శంకర్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల జీవన మిసన కింద ఏర్పాటు చేస్తున్న వాటర్ ట్యాంకును త్వరగా పూర్తిచేసి చిన్నంపల్లి గ్రామంలోని ప్రజలందరికీ త్రాగునీరు అందిస్తామన్నారు.

